ప్రజాశక్తి
శుక్రవారం 1 మార్చి 2024 8 పేజీలు


గుంటూరు పల్నాడు

భూ సేకరణ నోటిఫికేషన్ రద్దుకు కసరత్తు!

రికార్డుల పరిశీలనలో సిఆర్‌డిఎ అధికారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



రాజధాని గ్రామాల్లో 2016లో భూ సేకరణ ద్వారా తీసుకున్న భూముల్లో కొంత మందికి తిరిగి ఇప్పించేందుకు అప్పటి నోటిఫికేషన్ ఉపసంహరణ జిల్లా యంత్రాంగం, సిఆర్‌డిఎ కసరత్తు చేస్తున్నాయి. 2015 జనవరిలో 26 రెవెన్యూ గ్రామాల్లో 25,398 మంది రైతుల నుంచి 34,281 ఎకరాలను సిఆర్‌డిఎ భూ సమీకరణ ద్వారా రాజధాని నిర్మాణం కోసం తీసుకున్నారు. పలు గ్రామాల్లో భూములు ఇవ్వని వారి నుంచి భూ సేకరణ ద్వారా తీసుకునేందుకు 2016లో నోటిఫికేషన్ జారీ చేశారు. మొత్తం 4300 ఎకరాల భూమిని సేకరణ ద్వారా తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేయగా కేవలం 191.82 ఎకరాలనే సేకరణలో తీసుకున్నారు. భూ సేకరణ ద్వారా కూడా భూములు స్వాధీనం చేసుకోలేకపోవడం వల్ల సీడ్ యాక్సిస్‌తో పాటు పలు ప్రధాన రహదారుల నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయాయి. అయితే ఆ తరువాత 2019లో ప్రభుత్వం మారిపోవడంతో ఈ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. అయితే ఈ నోటిఫకేషన్ జారీ రద్దు చేయాలని నాలుగున్నరేళ్లుగా ఆలోచనలో ఉన్నా ఇప్పటి వరకు పెద్దగా పట్టించుకోని సిఆర్‌డిఎ అధికారులు ౦ండు నెలలుగా అంశంపై దృష్టిపెట్టారు. ఈ నోటిఫికేషన్ ఉపసంహరించుకుంటే మాస్టర్ ప్లాన్ విచ్ఛిన్నం అవుతుందని భూ సమీకరణలో భూములిచ్చిన రైతులు చెబుతున్నారు. ఈ మేరకు వారు ఈ అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు.

ఎన్నికల షెడ్యూలు వచ్చేలోగా ఈ భూములను రైతులకు అప్పగించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. రాజధాని గ్రామాల్లో భూ సమీకరణలో భూములు ఇవ్వని రైతుల నుంచి 2016 జనవరిలో అప్పటి ప్రభుత్వం 4300 ఎకరాల భూములను సేకరించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటీఫికేషన్‌కు వ్యతిరేకంగా కొంతమంది రైతులు ఆందోళన నిర్వహించారు. కొంతమంది కోర్టుకు వెళ్లారు. భూసమీకరణలో మొత్తం 34 వేల ఎకరాలను తీసుకోగా ఈ భూముల మధ్యలో 4300 ఎకరాలకు చెందిన దాదాపు వెయ్యి మంది రైతులు సేకరణకు నిరాకరించారు. స్వాధీనం చేసుకున్న భూములతోపాటు సమీకరణలో ఉన్న భూములతో కలిపి కొన్ని ▶ 2లో

నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

హాజరుకానున్న 59,438 మంది విద్యార్థులు


ప్రజాశక్తి-గుంటూరు


గుంటూరు ప్రభుత్వ మహిళా కాలేజీలో రోల్ నంబర్లు పరిశీలిస్తున్న ఆర్‌ఐఒ తదితరులు

ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభం అవుతున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ పరీక్ష ఉంటుంది. ఉదయం 8.30 గంటల నుండే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమ తిస్తారు. ఈ ఏడాది విద్యార్థులు పరీక్ష సమయం ముగిసే వరకూ పరీక్ష హాల్లోనే ఉండాల్సి ఉంటు ందని, పరీక్ష అయిపోతే మధ్యలో బయటకు రావటానికి అవకాశం లేదని ఆర్‌ఐఒ తెలిపారు.

జిల్లాలో 92 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు జరగుతున్నాయి. ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 30,820 మంది, ఒకేషనల్ విద్యార్థులు 1010 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 26,573 మంది, ఒకేషనల్ విద్యార్థులు 1032 మంది మొత్తం 59,438 మంది హాజరవుతున్నారు. యాజమాన్యాలు ఎవరైనా హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే అటువంటి వారు వెబ్‌సైట్ ద్వారా హాల్‌టిక్కెట్ డౌన్‌లోడ్ చేసుకొని నేరుగా పరీక్షకు హాజరయ్యే అవకాశాన్ని ఈ ఏడాది ఇంటర్మీడియట్ బోర్డు కల్పించింది. ఆ విధంగా డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టిక్కెట్‌పై ప్రిన్సిపాల్ ధ్రువీకరణ సంతకం కూడా అవసరం లేదని బోర్డు అధికారులు తెలిపారు. విద్యార్థులకు ఏదైనా సమస్య వస్తే ఫిర్యాదు చేయటానికి ఆర్‌ఐఒ కార్యాలయంలో హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేశారు. 7815968897, 0863-2228528 నంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశారు.


గుంటూరులో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు


నరసరావుపేటలో డిఆర్‌ఒకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, నాయకులు


తెనాలిలో నిరసన తెలుపుతున్న కార్మికులు, నాయకులు

భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం

గుంటూరు, తెనాలి, నరసరావుపేటలో ధర్నాలు - సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు

సంక్షేమ బోర్డు నిధులను తిరిగివ్వాలని, పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ కార్మికులకు వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో గురువారం గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలు వందశాతం అమలు చేశామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఏమి ఇచ్చారో చెప్పాలన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా ఇప్పటికే అమలవుతున్న పథకాలను 1214 మెమో ద్వారా నిలిపేశారని, ఇది ఎంతవరకు న్యాయమో సిఎం జగన్మోహన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పేదల పక్షపాతిని అని చెప్పుకునే జగన్మోహన్‌రెడ్డి భవన నిర్మాణ కార్మికులను పేదలుగా గుర్తించలేదా అని నిలదీశారు. రాష్ట్రంలో రూ.300 కోట్ల పెండింగ్ క్లైములు పరిష్కారంలో ఉండగా, గుంటూరు జిల్లాలో రూ.10 కోట్ల పెండింగ్ క్లైయిమ్‌లు పరిష్కారంలో ఉన్నాయన్నారు. పేదల పక్షాన ఉండేట్లయితే తక్షణమే జగన్మోహన్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌లు పరిష్కరించాలని కోరారు. వైఎస్సార్ బీమా భవన నిర్మాణ కార్మికులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని పునరుద్ధరించి దానిద్వారా అమలవుతున్న 15 రకాల సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. తమకు ఎలాంటి మేలూ చేయని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపటానికి భవన నిర్మాణ కార్మికులు సిద్ధంగా ఉన్నారన్నారు. బి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో డొంక రోడ్డు యూనియన్ నాయకులు దీవెనరావు, గాబ్రియేలు, గుంటూరు తూర్పు కమిటీ నాయకులు ఖాసింవలి, కోటేశ్వరరావు, నికల్సన్, ఎస్కే భాషా, టి.శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నాచౌక్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో రెండ్రోజులుగా చేపట్టిన రిలేదీక్షలు గురువారం ముగిశాయి. రెండోరోజు దీక్షలను ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కార్యదర్శి కె.ఏడుకొండలు కార్మికులకు పూలమాలవేసి ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తొలి ఆరునెలల్లో అనేక నిబంధనల పేరిట ఇసుక తవ్వకాలు నిలిపివేశారని, ఆ సమయంలో భవనిర్మాణ ▶ 2లో

డాక్టర్ గుజ్జర్లమూడి జ్యోతి స్వరూపరాణి మృతి

ప్రజాశక్తి - తెనాలి



పట్టణానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ గుజ్జర్లమూడి జ్యోతి స్వరూప రాణి (74) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున గుంటూరు వైద్యశాలలో మృతి చెందారు. ఆమె జెఎంజె మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా, తెలుగు విభాగాధిపతిగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె భర్త ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి దళిత సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఉన్నారు. ఆమెకు కుమారుడు కుమార్తె ఉన్నారు. 'నన్నయ తీర్చిన శకుంతల' అనే అంశంపై స్వరూపరాణి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. దాదాపు 150 రేడియో కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఆమె రచనలలో 23 రేడియో నాటికలు, 10 నృత్య రూపకాలు కూడా ఉన్నాయి. ఆమె మరణానంతరం నేత్రాలను శంకర్ నేత్రాలయకు వితరణ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి : పట్టణానికి చెందిన లైన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో గురువారం సత్యనారాయణ టాకీస్ రోడ్డులోని మున్ని మస్తాన్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి స్టీల్ ప్లేట్లు, వాటర్ బాటిల్స్‌ను అందించారు. క్లబ్ వ్యవస్థాపకులు కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ క్లబ్ తరపున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా పట్టణానికి చెందిన ఐ.వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన భార్య లీలావతి సహకారంతో కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. క్లబ్ సభ్యులు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, కె రమేష్ కృష్ణ, హెచ్ఎం షేక్ దిల్ బహార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు నోటీసులు

ప్రజాశక్తి-తాడేపల్లి : విద్యార్థి పోరాట సంఘాలు నేడు చలో విజయవాడకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సిపిఐ నాయకులకు గురువారం ముందస్తు నోటీసులు అందజేశారు. సిపిఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి ఎం.సుహాస్, తాడేపల్లి పట్టణ కార్యదర్శి టి.వెంకటయ్యలకు నోటీసులిచ్చారు.

నేడు చర్మకార భవన్ ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి నులకపేట హెచ్‌పి గ్యాస్ కంపెనీ ఎందుగా రూ.75 లక్షలతో నిర్మించిన ఎపి చర్మకార భవన్‌ను శనివారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రారంభిస్తారని ఎపి చర్మకార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విట్ లోరక్తదాన శిబిరం

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతిలోని విట్ యూనివర్సిటీలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు మై ఫస్ట్ ఓట్ ఫర్ సి బి ఎన్ నినాదంతో రక్తదానం చేశారు. అమరావతి దళిత జెఎసి, టిడిపి నాయకులు పులి చిన్నా, రాష్ట్ర తెలుగు యువత జనరల్ సెక్రెటరీ కిలారు నాగశ్రావణి పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : పొన్నూరు పట్టణం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు గురువారం బియ్యం పంపిణి



చేశారు. ముఖ్య అతితిగా నాగసూరి ప్రతాప్ ద్వారా ఎస్‌పిపి రోడ్‌లోని రామాలయం పక్కనున్న ఆదిత్య ప్రొవిజన్స్ వద్ద 32 మందికి ఐదేసి కిలోల చొప్పున బియ్యం అందించారు. కిషోర్, సుజన్, ప్రసాద్, రూపేష్ పాల్గొన్నారు.

బీసీలకు పథకాలను రద్దు చేసిన వైసిపి : టిడిపి



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బీసీల సంక్షేమానికి టిడిపి పెద్దపీట వేసిందని నాయకులు అన్నారు. జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన జయహో బిసి సభ గురువారం రాత్రి టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగింది. టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మొహమ్మద్ నసీర్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, గుంటూరు నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్ మాట్లాడారు. టిడిపి హయాంలో 8 మంది బిసిలకు మంత్రి పదవులు ఇచ్చారని, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసమే టిడిపి ఆవిర్భవించిందని అన్నారు. ఎన్టీఆర్ బిసిలను ప్రోత్సహించి రాజకీయంగా వారికీ భవిష్యత్తు ఇచ్చారన్నారు. గత ప్రభుత్వంలో బిసిలకు కేటాయించిన పథకాలన్నీ జగన్ రద్దుచేశారని, 56 మందికి కార్పొరేషన్ ఛైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించినా బీసీలకు పైసా ఖర్చు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో రమాదేవి, ఈశ్వరరావు, పేరయ్య యాదవ్, శేషయ్య, శివరామయ్య పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి ఎకనామిక్స్



విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు ఇస్తున్న ప్రొఫెసర్లు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతోపాటు పరిశోధన విభాగంలో సింహ భాగంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎకనామిక్స్ దిక్సూచిగా ఉందని వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చల్లపల్లి స్వరూపరాణి అన్నారు. గురువారం ఎకనామిక్స్ విభాగ సెమినార్ హాలులో నూతన విద్యార్థులను ఉదేశించి ఆమే మాట్లాడారు. కార్యక్రమానికి ఎకనామిక్స్ విభాగ అధిపతి ఆచార్య కడిమి మధుబాబు అధ్యక్షత వహించారు. స్వరూపరాణి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాల సాధనలో నిరంతర కృషిపై దృష్టి పెట్టాలన్నారు. మధుబాబు మాట్లాడుతూ వర్సిటీలోని వసతులను సద్వినియోగం చేసుకొని, విద్యా పరిశోధన అంశాలలో పట్టు సాధించాలని సూచించారు. పారిశ్రామిక రంగాలకు అనుగుణంగా, పోటీ పరీక్షలకు అనుకూలంగా ఎంఎ ఎకనామిక్స్ సిలబస్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ కార్మిక సంస్థ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎకనామిక్ గ్రోత్ వంటి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, మార్కెటింగ్, ఎకనామిక్ జర్నలిజం, వంటి ప్రతి రంగంలో ఎకనామిక్స్ ప్రజలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. కేంద్ర సర్వీసుల విభాగంలో ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ ప్రత్యేకంగా అందుబాటులో ఉందని చెప్పారు. అనంతరం విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ప్రొఫెసర్ సిఎస్ఎన్ రాజు, అధ్యాపకులు డాక్టర్ కె.మహేంద్ర కుమార్, డాక్టర్ నంబూరు బాబు, డాక్టర్ పి.శ్యాంసన్ పాల్గొన్నారు.

ప్రాతూరులో అభివృద్ధి పనులు త్వరతిగతిగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, చిరంజీవి తదితరులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రాతూరులో రూ.4 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజి చిరంజీవితో కలిసి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తొలుత గ్రామంలోని పుచ్చలపల్లి సుందరయ్య, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల లేశారు. పూర్తయిన పనులను ప్రారంభించారు. నాయకులు రెడ్డిబత్తుల సత్యనారాయణరెడ్డి, ప్రాతూరు కోటేశ్వరరావు, సంకురు మరియబాబు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



సిద్ధం సభ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల వద్ద పదో తేదీన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సిద్ధం సభ వాల్‌పోస్టర్లను గుంటూరు రూరల్ మండలం ఏటుకూరు బైపాస్ రోడ్డులో వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ సిద్ధం సభకు ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి రావాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులు పనుల్లేక ఇతర రాష్ట్రాలకు వలసెళ్లారని, అక్కడ అనేక మోసాలకు గురయ్యారని గుర్తు చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ భవనిర్మాణ కార్మికులు అనేక పోరాటాలు చేసి 1996లో సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, దీనిని పునరుద్ధరించడంతోపాటు బోర్డు నిధులను తిరిగి ఇవ్వాలని కోరారు. కార్మికులను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు వారి కుటుంబీకులు ఎన్నికల్లో తనగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దీక్షల్లో కె.సురేష్, బి.కొండలరావు, ఎ.ఆంజనేయులు, కె.ఆంజనేయులు, సిహెచ్.చిన్నఏసు, సైదులు, దానియేలు కూర్చున్నారు. అనంతరం డిఆర్‌ఓ వినాయకంకు వినతిపత్రం ఇచ్చారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : పట్టణంలోని అన్నాబత్తుని పురవేదిక వద్ద భవన నిర్మాణ కార్మికులు నిరసన చేపట్టారు. సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్‌వలి మాట్లాడుతూ రూ.2 వేల కోట్ల సంక్షేమ బోర్డు నిధులను దారిమళ్లించడం అన్యాయమన్నారు. మూడేళ్లుగా భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సిఐటియు జిల్లా నాయకులు కె.బాబుప్రసాద్ మాట్లాడుతూ వివాహ కానుక, ప్రసవ కానుక, పిల్లలకు స్కాలర్‌షిప్స్, కార్మికులకు టూల్స్ కిట్స్, ప్రమాదం జరిగి పనిచేయ లేకపోతే జీవన భృతి, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంలు, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షలు నష్ట పరిహారం చెల్లించాల్సి ఉన్నా ఇవ్వడం లేదని విమర్శించారు.

భూ సేకరణ నోటిఫికేషన్ రద్దుకు కసరత్తు!

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌లను కేటాయించింది. కొన్ని చోట్ల ఈ భూముల్లోనే నిర్మాణాలను కూడా చేపట్టింది. అయితే వైసిపి అధికారంలోకి వస్తే గత ప్రభుత్వం బలవంతంగా భూములు తీసుకున్న గ్రామాల్లో రైతులకు తిరిగి భూములు అప్పగిస్తామని సిఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీ ఇచ్చారు. ఈ మేరకు కొన్ని నెలలుగా రైతులకు సంబంధిత భూములు ఇవ్వాలని అధికారులపై ప్రభుత్వం వత్తిడి పెంచింది. ఈ మేరకు అధికారులు భూసేకరణలో తీసుకున్న భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో అధికారులు ప్రయత్నిస్తున్నారు. సిఆర్‌డిఎ అధికారులతో జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి సమీక్షలు చేస్తున్నారు. నోటిఫికేషన్ రద్దుకు సంబంధించిన పూర్వప రాలను సేకరిస్తున్నారు. సిఆర్‌డిఎ అధికారుల వద్ద సరైన సమాచారం లేకపోవడంతో సంబంధిత డిప్యూటీ కలెక్టర్ల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది.

పలు సంస్థలతో ఐబిఎస్ 3 ఒప్పందాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ (ఐబిఎస్) విభాగం 3 అవగాహన ఒప్పందాలను చేసుకుంది. గురువారం వర్సిటీ వీసీ పి.రాజశేఖర్ సమక్షంలో ఎంఓయూలు చేసుకున్నారు. తులసి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ తరుపున మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగేష్ చంద్ర ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. మరొక ఒప్పందంలో చైతన్య ప్యాకేజస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి రామచంద్ర ప్రభు, వర్సిటీ రిజిస్ట్రార్ బి.కరుణ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. మూడవ ఎంఓయు మద్ది లక్ష్మయ్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌తో జరిగింది. కంపెనీ అధినేత మద్ది వెంకటేశ్వరరావు రిజిస్ట్రార్ బి.కరుణ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఐబిఎస్ విభాగం విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే దృష్టితో కొద్ది రోజుల్లో 6 సంస్థలతో ఒప్పందాలకు కుదుర్చుకోవడం సంతోషించదగ్గ విషయమని విభాగాధిపతి ప్రొఫెసర్ వి.చంద్రశేఖరరావును వీసీ అభినందించారు.

ఫార్మసీ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

కరెంట్ డ్రగ్ డెలివరీ టెక్నాలజీస్ ఇన్నోవేషన్స్ అండ్ అప్లికేషన్స్ అంశంపై ఆచార నాగార్జున విశ్వవిద్యాలయ ఔషధ విజ్ఞాన శాస్త్ర కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 13, 14 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తామని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ప్రమీలరాణి తెలిపారు. సదస్సు కరపత్రాన్ని గురువారం వీసీ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. సదస్సులో వక్తలుగా ఔషధ తయారీ కంపెనీల నుంచి శాస్త్రవేత్తలు, జాతీయస్థాయి విద్యాసంస్థలైన నైపర్, ప్రఖ్యాతిగాంచిన విశ్వవిద్యాలయాల నుండి ప్రొఫెసర్లు పరిశోధకులు హాజరు కానున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. సదస్సుకు ట్రెజరర్‌గా కె.విజయ్ కిషోర్, కో-కన్వీనర్‌గా డాక్టర్ డి.రవిశంకర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ యు.అన్నపూర్ణ, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డాక్టర్ కే.సుజన, డాక్టర్ ఎం.గాయత్రి రమ్య వ్యవహరిస్తారని తెలిపారు.

30, 31న రోబోటిక్స్‌పై వర్క్‌షాప్

వర్సిటీలోని డాక్టర్ వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 30,31 తేదీలలో రోబోటిక్స్ పై వర్క్‌షాప్ నిర్వహిస్తామని ఇంజినీరింగ్ కళాశాల డీన్ ఇ. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు వాల్‌పోస్టర్‌ను గురువారం వీసీ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రోబోటిక్స్ తయారీపై విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. త్వరలో రోబోటిక్స్ పరుగు పందెం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సిద్ధయ్య పాల్గొన్నారు.

తూములూరు హత్య కేసులో నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వివాహేతర సంబంధం ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. ఇటీవల తెనాలి గంగానమ్మపేటలో జరిగిన వివాహిత హత్య కేసు మరవకముందే తూములురులో జరిగిన మరో హత్య కలకలం రేపింది. ఇలాంటి హత్యోదంతాలు కారణంగా కుటుంబాలు విచ్ఛిన్నమవుతుండగా మరో పక్క కుటుంబ పరువు వీధిన పడే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సందర్భాలలో పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నా ఏమాత్రం ఫలితం ఉండట్లేదు. ఫిబ్రవరి 25న కొల్లిపర మండలం తూములూరులో జరిగిన నాలాది సాంబశివరావు హత్య కేసు ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక డిఎస్పి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి ఎం రమేష్ వివరాలు వెల్లడించారు. తూములూరుకి చెందిన మృతుడు నాలాది సాంబశివరావు (32) అలియాస్ చంటి దావులూరు, నాగరాజుపాలెం ప్రాంతానికి చెందిన వివాహిత సమ్మెట భూలక్ష్మి(39) తో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈనేపథ్యంలో వారి మధ్య విభేదాలు నెలకొన్నాయి. పరస్పరం పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వారు పెట్టుకున్న కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నందున మృతుడు పెట్టిన ఎస్సి, ఎస్టి కేసులో రాజీ పడాలని భూలక్ష్మి కోరగా, మృతుడు రూ.5 లక్షలు డిమాండ్ చేశాడు. ఈ తంతు జరుగు తుండగానే భూలక్ష్మి , తూములూరుకు చెం దిన చాగంటి రాజశేఖర్‌రెడ్డి(48)తో వివా హేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విష యం తెలుసుకున్న సాంబశివరావు, తారస పడినప్పుడల్లా ఆమెను అసభ్య పదజాలంతో దూషించేవాడు. దాన్ని అవమానకరంగా భావించి అతనిపై కక్ష కట్టింది. భర్త సమ్మెట ఆంజనేయులు (41), భూ లక్ష్మి ప్రియుడు రాజశేఖర్ రెడ్డి తో కలిసి సాంబశివరావును హతమార్చేందుకు పథకం పన్నారు. పథకంలో భాగంగా సాంబశివరావుతో మద్యం తాగించి పూర్తిగా స్పృహ కోల్పోయిన తర్వాత అరటిగెల నరికే ఆయుధంతో అతన్ని హత మార్చారు. సాంబశివరావు మృతి చెందాడని నిర్ధారణ చేసుకున్న ఆ ముగ్గురు పరారైనట్లు చెప్పారు. మృతుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీ సులు బుధవారం సాయంత్రం నిందితులను నందివెలుగు కూడలిలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హత్యకు వినియోగించిన ఆయుధాన్ని స్వాధీనపర్చుకుని, వారిని కోర్టుకు హాజరుపరుస్తామని వెల్లడించారు. తెనాలి డిఎస్పి ఎం.రమేష్ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన దర్యాప్తులో తెనాలి తాలూకా సిఐ టి.వెంకటేశ్వర్లు, కొల్లిపర ఎస్సై ఆర్ రవీంద్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ డి.శ్యామ్ కుమార్, ఆర్.రాజేష్, బి. తాతారావు, కానిస్టేబుల్ ఎం.కూర్మారావు పాల్గొన్నారు..



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి, వెనుక వరుసలో నిందితులు

ఆలయాల్లో, దుకాణాల్లోచోరీలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే శివాలయం, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం, ఓ దుకాణంలో గురువారం వేకువజామున చోరీలు జరిగాయి. అలాగే మరో మెడికల్ షాపులో దొంగతనానికి యత్నించారు. ఆయా ఘటనలకు సంబంధించిన వివరాలు .. శివాలయంలోని హుండి పగలగొట్టి రూ.50 వేల నగదు, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో రూ.25 వేల నగదు, ఓ దుకాణంలో రూ. 3000 నగదు అపహరించుకుపోయారు. ఈ మేరకు ఆలయ చైర్మన్ పల్లెర్ల లక్ష్మారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్ఐ హనుమంతరావు తన బృందంతో వెళ్లి పరిశీలించారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు వచ్చినట్లు సీసీ కెమెరాల్లో దృశ్యాలు ఉన్నాయి.

ఆడుకుంటున్న విద్యార్థి గొంతులోకి జెండా దిమ్మె రాడ్

ప్రజాశక్తి-నకరికల్లు : స్థానిక పాతూరులోని రంగ బొమ్మ వద్ద గల ప్రాథమిక పాఠశాలలో ఆడుకుంటున్న విద్యార్ధి గొంతులో జెండా దిమ్మె ఇనుపరాడ్ గుచ్చుకున్న సంఘటన గురువారం చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పాతూరు ముస్లిం బజారుకు చెందిన షేక్ అనాస్ ప్రాథమిక పాఠ శాలలో నాల్గో తరగతి చదువుతున్నాడు. విశ్రాంతి సమయంలో ఆడు కుంటుం డగా జెండా దిమ్మె ఇనుప రాడ్ అతని గొంతులో గుచ్చుకుంది. హుటా హుటిన బాలుడిని నరసరావు పేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలిం చారు. పరిస్థితి విష మించ డంతో మెరుగైన చికిత్స కోసం బాలుడిని హైదరాబాద్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు బాలుడి రాక కోసం అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై ఎదురు చూశారు.



గాయపడ్డ విద్యార్థి షేక్ అనాస్



బాలుడిని చూసేందుకు వచ్చిన గ్రామస్తులు



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 1,40,562
మిర్చి ఎగుమతి	: 1,30,229
మిర్చి నిల్వ	: 1,06,923

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,500 - 20,500
నెం.5	13,000 - 18,500
273	11,000 - 15,000
341	9,000 - 20,500
4884	13,000 - 16,500
సూపర్ 10	12,500 - 13,800
నాన్ ఎసి	
తేజ	8,000 - 21,000
బడిగి	9,000 - 20,400
దేవనూరు డీలక్స్	9,000 - 20,500
తాలుకాయలు	5,000 - 12,500

దావా సమను
మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి జూనియర్ డివిజన్ వారి కోర్టులో
ఓ.యస్.నెం.397/2019

బిట్వీన్:
ధూళిపాళ్ళ శ్రీనివాసరావు ...వాది
మరియు
1)యామని రత్నారావు ...ప్రతివాది
టు
యామని రత్నారావు, తండ్రి కోటేశ్వరరావు, హిందువు, వయస్సు:55 సం॥లు, ఉద్యోగం, కొమెరపూడి గ్రామం, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా.

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు వాదిపేర ది.14-06-2016 తేదీతో వ్రాసి యిచ్చిన ప్రామిసరీ నోటును బట్టి బాకీ వసూలు నిమిత్తం మీపై పైకోర్టులో రు.2,33,761/-లు వడ్డీతో రాబట్టుకొను నిమిత్తం దావా చేయగా, దావాలో మీ నోటీసు నిమిత్తం ది.13-03-2024వ తేదీకి వాయిదా అయిఉన్నది. గాన వాయిదా రోజున ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట పై తెలిపిన సమయంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు దావా తీర్మానము జరుగునని తెలుసుకొనగలరు.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా ది.13-03-2024
సత్తెనపల్లి,
ది.15-02-2024

సం/-
డి.బాపయ్య చౌదరి,
వాది తరపు అడ్వకేట్.

ఒరిజినల్ లింకు దస్తావేజులు పోయినవి

గుంటూరు నగరానికి చెందిన అబ్దుల్ పర్వీజ్‌ఆలీ S/o అబ్దుల్‌షుకూర్ కు గుంటూరు రిజిస్టర్ ఆఫీస్‌లో నమోదైన 4714/2012, 1240/2017, 1350/2017 నెంబర్లు గల ఒరిజినల్ లింకు దస్తావేజులు గుంటూరు బ్రాడీపేట నుండి పట్టాభిరాంపురంకు వెళ్తుండగా పోయినవి. అబ్దుల్ పర్వీజ్ అలీ యాక్సిస్‌బ్యాంక్‌లో రుణం పొందేందుకు దరఖాస్తు చేశారు. పోయిన దస్తావేజులు ఎవరికైనా దొరికినచో మరియు అభ్యంతరం ఉన్నచో వారం రోజులలోపు ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు.

ఇట్లు
కె.వి.ఆర్.యన్.ముత్యప్రసాద్
అడ్వకేట్, విజయవాడ.
Cell : 9885574113

గ్రామ పంచాయితీ కార్యాలయము, లింగాయపాలెం

టెండరు ప్రకటన **తేది: 29-2-2024**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, లింగాయపాలెం గ్రామ పంచాయితీకి 2024-25 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 07-03-2024వ తేదీ మధ్యాహ్నం గం. 3,00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం. 3.30 ని.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ. నెం.	వివరములు	టెండరు ధరావత్తు
01.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావతు	రూ.200-00
02.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
03.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
04.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	రూ.100-00

(సం॥) జె.విపిన్ బాబు,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ,లింగాయపాలెం

IN THE COURT OF THE ADD SENIOR CIVIL JUDGE AT NARASARAOPET
I.A.No. 17/2023 in O.S.No. 338/2018

Between:
Duddukuri Bullaiah S/o Venkateswarlu, aged about 58 years, Cultivation, Resident of Timmapuram Village, Yadlapadu Mandal, Palnadu District.
...Petitioner/Plaintiff
And
1.Yarragopu Krishna Murthy(Died) and others
1) Yarragopu Hanumantha Rao
S/o Late Krishnamurthy R/o D.No.1-120/7, Potluru Village, Savalyapuram Mandal, Guntur District.
2) Yarragopu Janaki Ram
S/o Late Krishnamurthy R/o D.No.1-120/7, Potluru Village, Savalyapuram Mandal, Guntur District.
3) Yarragopu Padmavathi
D/o Late Krishnamurthy R/o D.No.1-120/7, Potluru Village, Savalyapuram Mandal, Guntur District.
...Defendants/Respondents

దుద్దుకూరి బుల్లయ్య VS యర్రగోపు క్రిష్ణమూర్తి (Late) వగైరాలపై పైన తెలిపిన దావాను భాగపంపిణి నిమిత్తం వేసిఉన్నారు. సదరు దావా నిల్వలో ఉండగా యర్రగోపు క్రిష్ణమూర్తి గారు మరణించినందున ఆయన వారసులను దావాలో చేర్చగలనందులకు వారసుల పిటిషన్ దాఖలు చేయగా పై 1 TO 3 నెంబర్లు వారికి గౌరవనీయులైన అడిషనల్ సినియర్ సివిల్ జడ్జి, నరసరావుపేట కోర్టు వాయిదాను తెలియజేస్తూ, కోర్టు ద్వారా సమన్లు పంపినారు. ఇందలి 1 TO 3 వారలు దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నారని కావున గౌరవనీయులైన కోర్టు వారు ఈ వార్త పత్రిక ద్వారా ఇందలి 1 To 3 వారాలకు దావా సమన్లు పంపమని ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. ఈ పత్రిక ద్వారా పైన తెలిపిన 1 TO 3 వారికి తెలియజేయునది ఏమనగా మీరు 05-03-2024వ తేదిన పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలను తెలుపుకోవలసింది. లేనియెడల మీ పరోక్షమునందు గౌరవనీయులైన కోర్టువారు ఈ దావాను తీర్మానించగలవారని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు.
జూపూడి రంగరాజు,
ముప్పాళ్ళ రవికాంత్,
ఎస్.రామ హనుమంతరెడ్డి,
అడ్వకేట్స్ స్టేషన్ రోడ్, నరసరావుపేట.

గ్రామ పంచాయితీ కార్యాలయము వెంకటపాలెం

టెండరు ప్రకటన **తేది: 29-2-2024**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, వెంకటపాలెం గ్రామ పంచాయితీకి 2024-25 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 07-03-2024వ తేదీ మధ్యాహ్నం గం. 3,00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం. 3.30 ని.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ. నెం.	వివరములు	టెండరు ధరావత్తు
01.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావతు	రూ.200-00
02.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
03.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	రూ.100-00
04.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీ లో టెండరు పద్దతిపై పని చేయుటకు పోస్టు -08 స్వీపర్ పోస్టు-1, స్వీపర్ (కం) డ్రైన్ క్లీనర్ పోస్టులు - 7	ఒక్కొక్క పోస్టు కి రూ.50-00

(సం॥) యమ్.శివరామకృష్ణయ్య
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, వెంకటపాలెం

గ్రామ పంచాయితీ కార్యాలయము, ఉద్దండరాయునిపాలెం

టెండరు ప్రకటన **తేది: 29-2-2024**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, ఉద్దండరాయునిపాలెం గ్రామ పంచాయితీకి 2024-25 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 07-03-2024వ తేదీ మధ్యాహ్నం గం. 3,00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం. 3.30 ని.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ. నెం.	వివరములు	టెండరు ధరావత్తు
01.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావతు	రూ.200-00
02.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
03.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
04.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	రూ.100-00
05.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీ లో టెండరు పద్దతిపై పని చేయుటకు పోస్టులు -01 స్వీపర్ పోస్టు-1,	ఒక్కొక్క పోస్టు కి రూ.50-00

(సం॥) జె.విపిన్ బాబు,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, ఉద్దండరాయునిపాలెం

టెట్‌కు మూడో రోజు 54 మంది గైర్హాజరు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా


రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ప్రారంభమైన టెట్ పరీక్ష మూడోరోజైన గురువారం కొనసాగింది. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణ, మండలంలోని 3 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నారు. గురువారం 704 మంది అభ్యర్థులు హాజరవ్వాల్సి ఉండగా 650 మంది హాజరయ్యారని, 54 మంది గైర్హాజరయ్యారని పల్నాడు జిల్లా విద్యా శాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లుగా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వేణుగోపాలరావు, కారంపూడి ఎంఇఒ కె.కాంతారావు పర్యవేక్షించారు. నరసావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల, నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నరసరావుపేట మండలంలోని పెట్లూరువారిపాలెం పరిధిలోగల ఎఎం రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు పూటల పరీక్షలను నిర్వహిస్తున్నారు.



ఎన్నికల నిబంధనావళిని దగ్గర పెట్టుకోవాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రానున్న సార్వత్రిక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడంలో నోడల్ అధికారులు నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, జిల్లా అధికారులతో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో గురువారం సమీక్షించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు మొత్తం 16 మంది నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నియమావళిపై అందరు అవగాహన కలిగిఉండాలని, దాన్ని దగ్గర పెట్టుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో భాగంగా వచ్చే మైక్రో అబ్జర్వర్లకు అవసరమైన వసతి, ప్రయాణ సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అవసర మైన బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. 1926 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




కవుల వేషధారణలో విద్యార్థులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని మద్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 'వెయ్యేళ్ల కవినోయ్.. ఈ మాసపు పాట' కార్యక్రమంలో భాగంగా 4వ తరగతి విద్యార్థులతో గురువారం కవుల వేషధారణలు వేయించి వారితో పద్యాలు పాడించారు. వాల్మీకి, వ్యాసమహర్షి, కాళిదాసు, నన్నయ, తిక్కన, ఎర్రన, సోమయాజి, యోగి వేమన వేషధారణల్లో విద్యార్థులు అలరించారు. పద్యాలతో మురిపించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి హెచ్ఎం పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజాన్ని జాగృతం చేసిన కవులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కవుల రచనలను చదవడంతోపాటు వారి జీవితాలనూ విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. తెలుగు భాషపై పట్టు సాధించాలని సూచించారు.

ప్రాతినిధ్యం దక్కని అణగారిన వర్గాలు

- నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇప్పటి వరకు రెండే సామాజిక తరగతుల వారు ఎన్నిక
- అభ్యర్థిత్వ దశలోనే విస్మరణకు గురైన ఎస్సీ, ఎస్టీలు, మహిళలు



ప్రజాశక్తి - నరసరావుపేట

దశాబ్దాలు గడిచిపోతున్నా నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో అణగారిన సామాజిక తరగతులకు ఎన్నికల్లో ప్రాతినిధ్యం దక్కడం లేదు. సంఖ్యాపరంగా ప్రభావశీలురుగా ఉన్న సామాజిక తరగతులకు ప్రధాన రాజకీయ పార్టీలు టిక్కెట్ కేటాయింపులోనే చిన్న చూపు చూస్తున్నాయి. దీంతో తొలి (1952) నుండి రెండు సామాజిక తరగతుల వారి మధ్యే ఇక్కడ పదవి కేంద్రీకృతమైంది.

నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపు 2.38 లక్షల మంది ఓటర్లుంటాయి. వీరిలో ఎస్సీ ఎస్టీలు 35 వేల మంది, బీసీలు 50 వేల మంది, ముస్లిమ్ మైనార్టీలు 34 వేల మంది ఉంటారు. మిగతావారు ఓసీలు కాగా వీరిలో కమ్మ, రెడ్డి సామాజిక తరగతులకు చెందిన వారు చెరి 30 వేల వరకూ ఉంటారని అంచనా. ఈ రెండు సామాజిక తరగతుల వారే ఇప్పటి వరకూ ఇక్కడి నుండి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహిస్తూ వస్తున్నారు. వైశ్య సామాజిక తరగతి చెందిన వారు ఒకరు కొన్ని దశాబ్దాల కిందట నాలుగుసార్లు పోటీ చేయగా, గత ఎన్నికల్లో బీసీ సామాజిక తరగతికి చెందిన అభ్యర్థి పోటీ చేశారు. అయితే వీరిద్దరూ ఓడిపోయారు. అంతే మినహా ఇతర సామాజిక తరగతులకు పోటీ చేసే అవకాశమే దక్కలేదు.

రానున్న ఎన్నికల్లోనూ గత సాంప్రదాయమే కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. అధికార వైసిపి నుండి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మూడోసారి పోటీలో నిలవనుండగా కమ్మ సామాజిక తరగతికి చెందిన అభ్యర్థిని పోటీలో పెట్టేందుకు ఓటర్ల అభిప్రాయాలను ఫోన్‌ల ద్వారా టిడిపి సేకరిస్తోంది. దీంతో ప్రతిపక్ష టిడిపి నుండి గతంలో పోటీ చేసిన అభ్యర్థికే మళ్లీ అవకాశం వస్తుందా లేదా? అనేది అస్పష్టంత నెలకొంది. మరోవైపు కమ్మ సామాజిక తరగతికి చెందిన మరో ఇద్దరు టిడిపి తరుపున టిక్కెట్ల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఇతర సామాజిక తరగతుల వారికి అవకాశం దాదాపు లేనట్లే నిర్ధారణవుతోంది. ఇదంతా ఒకెత్తయితే మహిళా అభ్యర్థుల ఊసే ఇంత వరకూ ఏ ఎన్నికల్లోనూ రాకపోవడం గమనార్హం.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం : సిఐటియు

ప్రజాశక్తి - మాచర్ల

కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఐక్య పోరాటాలే మార్గమని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ అన్నారు. పట్టణంలోని సుద్దగుంతలలో గల సిఐటియు కార్యాలయంలో ఆర్‌కెసి సిమెంట్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి కె.వెంకటరత్న అధ్యక్షత వహించారు. ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందని, హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని చెప్పారు. కార్మిక హక్కులు, కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను కాపాడుకోవడానికి లేబర్ కోడ్‌లను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంత రం 15 మందితో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బత్తుల వెంకట్రావు, బండ్ల మహేష్, గౌరవాధ్యక్షులుగా కె.బాబు ప్రసాద్, కోశాధికారిగా వై.సురేష్, ఆర్గనై జింగ్ సెక్రటరీగా కె.వెంకటరత్నం, సహాయ కార్యదర్శిగా బత్తుల మహేష్, ఉపాధ్యక్షు లుగా ఎం.శోభన్ కుమార్, బత్తుల శ్రీను ఎన్నికయ్యారు.

మున్సిపాల్టీకి ప్రజలూ సహకరించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :



పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పేందుకు పురపాలక సంఘం చేస్తున్న కృషికి ప్రజల సహకారం కూడా అవసరమని కమిషనర్ సి.రవిచంద్రరెడ్డి అన్నారు. గురువారం ఉదయం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతరం గుంటూరు - కర్నూలు జాతీయ రహదారి మార్గంలోని డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. యార్డుకు వచ్చే చెత్తను డంప్ చేసేటప్పుడు క్రమపద్ధతి ప్రకారం డంప్ చేయాలని సిబ్బందికి సూచించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య, సిబ్బంది ఉన్నారు.

ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక చిలకలూరిపేట రోడ్డులోని ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధ, గురువారాల్లో విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేయగా నమూనాలు నమూనాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన పెంపొందిస్తాయని, బహుళార్థసాధక భారీ నీటి ప్రాజెక్టులు, తాగునీటి జలాశయాలు, విద్యుత్ పరికరాలు, సోలార్ సిస్టమ్స్, వైద్య, వ్యవసాయ సంబంధిత నమూనాలు విద్యార్థులు అద్భుతంగా రూపొందించారని చెప్పారు. వైస్ చైర్మన్ పల్లబోతుల మురళిబాబు అమెరికా నుండి వర్చువల్ ద్వారా మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపల్ దీవి శేషసాయి, వైస్ ప్రిన్సిపాల్ యెండ్లూరి చంద్రబాబు, రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ షేక్ జిలానీ మాలిక్, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ సుధీర్, డాక్టర్ రామలింగారెడ్డి, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాథ్, సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నమూనాలను పరిశీలిస్తున్న డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లక్ష్మీ దంపతులు, రామినేని సుధీర్

మనసులో మెదిలితే సాధించే వరకూ కష్టపడాలి

- విద్యార్థినీ విద్యార్థులకు పల్నాడు కలెక్టర్ శివశంకర్ ఉద్బోధ
- తన అనుభవాలను వారితో పంచుకుని దిశానిర్దేశం



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇష్టంతో కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఉద్బోధించారు. గురువారం నరసరావుపేటలోని నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజి (ఎన్ఇసి)లో లిబర్టీ ఫౌండేషన్ ఆధ్వర్యలో ఎంటర్ ప్రేన్యూర్‌షిప్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఐఎఎస్ కావాలని అనుకున్న నాటి నుండి జిల్లా కలెక్టర్ అయ్యే వరకు చేసిన కృషి, ఎదుర్కొన్న ఘటనలను, అనుభవాలను వివరించారు. తాను 8 వతరగతి చదువుతుండగా తమ పాఠశాలకు వచ్చిన అప్పటి కలెక్టర్‌ను చూసి ప్రభావితం అయ్యానని, అప్పటి నుండే కలెక్టర్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పారు. పదో తరగతి మెరిట్‌లో పాసవడంతోపాటు సూర్ ఎన్ఐటిలో ఇంజినీరింగ్ చదివానని, అనేక పోటీ పరీక్షలు రాశానని, గ్రూప్ -2 పోస్టులో అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ అధికారిగా ఉంటూ సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యానని వివరించారు. చిన్నప్పటినుండి జనరల్ నాలెడ్జిపై అవగాన పెంచుకున్నట్లు చెప్పారు. సివిల్స్ తొలి ప్రయత్నములో మేఖానికల్ ఇంజినీరింగ్ ఆప్షన్‌తో రాశానని, తర్వాత జాగ్రఫీ, తెలుగు లిటరేచర్‌తో పరీక్ష రాసి ఇంటర్వ్యూ వరకు వెళ్లానని, మొదటి రెండు ప్రయత్నాల్లో విఫలమైనా మూడవ ప్రయత్నంలో పరీక్ష, ఇంటర్వ్యూలోనూ ఉత్తీర్ణత సాధించి ఐఎఎస్ కాగలిగానని చెప్పారు. ఐటిడి పీఓగా సీతంపేటలో పనిచేసే సందర్భంగా అక్కడ రూ.2.08 కోట్లతో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ పార్క్ గురించి విద్యార్థులకు వివరించారు. ఇటీవల నిర్వహించిన కొండవీడు ఫెస్ట్ గురించి చెప్పారు. ఏదైనా మనసులో మెదిలితే దానిని సాధించే వరకూ కష్టపడాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో లిబర్టీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ హరి, అధ్యక్షులు జయరాజ్, ఎన్ఇసి ప్రిన్సిపాల్ శ్రీనివాసకుమార్ పాల్గొన్నారు.

నేటి నుండి దుగ్గిరాలలో పసుపు రైతుల దీక్షలు

జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి కొల్లిపర : మండల కేంద్రమైన దుగ్గిరాలలో ఉన్న శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో పసుపు కాలిపోయి నష్టపోయిన బాధిత పసుపు రైతులు, రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నుండి మూడవ తేదీ వరకు దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేపడుతున్నారని పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ములకా శివసాంబిరెడ్డి తెలిపారు. బారీ సంఖ్యలో బాధిత రైతులకు మద్దతుగా రైతులు,కౌలు పాల్గొనలని కోరారు. గురవారం కొల్లిపర మండలం వల్లభాపురంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అగ్నిప్రమాదం జరిగి 40 రోజులు గడిచిన ప్రభుత్వం నుండి గాని కోల్డ్ స్టోరేజ్ యజమాను ల నుండి కానీ బాధితులకు నష్టపరిహారం, బాధితుల లిస్టు గురించి ఊసే లేకపోవడం దుర్మార్గమన్నారు. కోల్డ్ స్టోరేజ్ అద్దెలు వడ్డీలు రైతుల నుండి వసూలు చేసిన యాజమాన్యం ప్రమాదం గురించి మాట్లాడకపోవడం అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం పసుపు ధర క్వింటా రూ.12000 ఉండగా అదే విధంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చే విధంగా ఒత్తిడి తెచ్చేందుకే ఈ నిరాహార దీక్షలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. దీక్షలను శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు ప్రారంభిస్తారన్నారు. ఒకపక్క రైతు ప్రభుత్వం అని చెప్పు కుంటూనే రైతులకు జరిగిన నష్టం గురించి అధికార పక్షం మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. ఢిల్లీ రైతు పోరాట స్ఫూర్తితో పసుపు రైతులు ఉద్యమిస్తేనే నష్టపరిహారం సాధించుకోగలమన్నారు. కార్యక్రమంలో లంకిరెడ్డి నాగేశ్వ రరెడ్డి, వంగా శివరామిరెడ్డి, మోహన్రావు, గోపి నాయక్ బొంతు వేమారెడ్డి, సురేష్ బాబు రైతులు పాల్గొన్నారు.



వల్లభాపురంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి

వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- అధికారపక్ష కౌన్సిలర్లే అధికారులపై విరుచుకుపడ్డ వైనం
- ఇంజినీరింగ్ విభాగంపై ఘాటు విమర్శలు
- తాగునీరు మొదలు ఆసరా వరకూ అన్నీ అవకతవకలేనంటూ విమర్శ

ప్రజాశక్తి-తెనాలి

ఇంజినీరింగ్ విభాగం అలంకార ప్రాయంగా ఉంది. ఫైల్స్ అన్నీ పెండింగే.. అధికారుల మధ్య సమన్వయం లేదు. చేసిన పనులకూ కాట్రాక్టర్లకు బిల్లులు చెల్లించటం లేదు.. ఆసరా పంపిణీలో వాలంటీర్లు, కౌన్సిలర్లు దోపిడీకి పాల్పడ్డారు. పట్టణంలో పైప్‌లైన్ లీకేజీలను అరికట్టరు. తాగునీరు అందకపోయినా పన్ను కట్టాల్సిన పరిస్థితి. జగనన్న కాలనీల్లో లబ్దిదారులకు స్థలం హక్కు పేరిట రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా వారికి స్థలం ఎక్కడుందో కూడా తెలియదు. కౌన్సిలర్లకే అధికారులు సమాధానం చెప్పకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటంటూ అధికార పక్ష కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. వీరికితోడు ప్రతిపక్ష కౌన్సిలర్లు కూడా వారి వార్డుల్లో సమస్యలను కౌన్సిల్ ముందుంచారు. కౌన్సిల్ హాల్లో గురువారం జరిగిన అత్యవసర, సాదారణ సమావేశంలో చోటుచేసుకున్న పరిణామాలిలా ఉన్నాయి.

మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అద్యక్షతన కౌన్సిల్ హాల్లో 15 అంశాలతో కూడిన అజెండాతో సాధారణ సమావేశం, ఐదు అంశాలతో కూడిన అత్యవసర సమావేశాలు జరిగాయి. మున్సిపల్ కమిషనర్‌గా బి.శేషన్న బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలి సమావేశం కావటంతో ఆయనే స్వయంగా కౌన్సిల్ సభ్యులకు పరిచయం చేసుకున్నారు. తదుపరి సమావేశం ప్రారంభంలోనే అధికారపార్టీకి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ మొఘల్ రహ్మత్ భేగ్ మాట్లాడుతూ తన వార్డులో జగనన్న కాలనీలో నివేశన స్థలం కేటాయించారని, అయితే లబ్దిదారులకు ఆ స్థలం ఎక్కడన్నది చూపించటంలో అధికారులు విఫలమయ్యారన్నారు. దీనిపై కమిషనర్ బి.శేషన్న బదులిస్తూ ఈ సమస్య ఒక్క వార్డుకే పరిమితం కాదని, దాదాపు పట్టణంలో 600 మంది లబ్దిదారులది ఇదే సమస్యన్నారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆసరా పంపిణీలో వార్డు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది చేతి వాటం ప్రదర్శించి తన వార్డులోనే లబ్దిదారుల నుంచి రూ.70వేల వరకూ వసూలు చేశారని మొఘల్ రహ్మత్ భేగ్ ఆరోపించారు. అందుకు తగిని సాక్ష్యాధారాలు కూడా తనవద్ద ఉన్నాయంటూ వీడియో ప్రదర్శించారు. అదే సమయంలో 34వ వార్డు కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగం నిస్తేజంగా ఉందన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించటంలో చొరవ చూపటం లేదని, ఫైల్స్ పేర పెడుతూ ఒకరిపై ఒకరు చెప్పు కుంటున్నారని అరోపించారు. ఆ విభాగంలో అధికారుల మద్య సమన్వయం లేదని, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఎంఈ కె.నాగమల్లేశ్వరరావు జోక్యం చేసుకుని తీవ్ర అసహనం ప్రదర్శించారు. పరిధికి మించి సభ్యులు మాట్లాడటం సరికాదని, సాంకేతిక పరమైన సమస్యలు ఎన్నో ఉన్నాయని, అధికారులతో చర్చించి వాటిపై నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఎడాపెడా ఆరోపణలు సంధించటం సరికాదన్నారు. దీనిపై ఏఈ చైతన్య మాట్లాడుతూ ఒక నెలరోజుల్లో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. గతంలో జరిగిన సమావేశాల్లోనూ ఇంజనీరింగ్ విభాగంపై సొంత పార్టీ కౌన్సిలర్లే విరుచుకుపడటం, ఆ సమయంలో ఎంఈ శలవుపై వెళ్ళిపోతానంటూ సమావేశంలోనే భావోద్వేగానికి గురికావటం గమనార్హం. ఇదిలా ఉంటే 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు కూడా తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. తన వార్డులో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఎవరో కూడా తనకు తెలియదన్నారు. అలాంటి వాళ్లు పనులెలా చేస్తారని, పనులు చేయని కాంట్రాక్టర్లను ఉపేక్షించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో నీటి సరఫరాలో అనేక ఇబ్బందులున్నాయని, నీరు అందక పోయినా బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితిపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. ప్రతిపక్షం నుంచి నాల్గవ వార్డుకు కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు కూడా తాగునీటి పైప్ లైన్ మరమ్మతులను ఎందుకు చేపట్టడంలేదని ప్రశ్నించారు. అలాగే బుర్రిపాలెం రోడ్డులో డంపింగ్ యార్డు నిండిపోయిందని, తీవ్రమైన పొగ, భరిచలేని దుర్గంధంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని, ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు తాడిబోయిన రామయ్య, షేక్ నూర్ ఇస్మాయిల్, కొమరాబత్తిని జయపాల్, ఆవుల కోటయ్య, ప్రతిపక్ష కౌన్సిలర్ బోయపాటి అరుణ కూడా వారి వారి వార్డుల్లో సమస్యలను కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. డంపింగ్ యార్డుతో పాటు కౌన్సిల్ సభ్యులు వెల్లడించిన సమస్యలను పరిశీలించి పరిష్కరించేందకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ బదులిచ్చారు. అదే సమయంలో చైర్‌పర్సన్ జోక్యం చేసుకుని సాధారణ, అత్యవసర సమావేశాల్లో పొందు పరచిన అంశాలన్నింటిని ఆమోదిస్తున్నామని, సమావేశం ముగిసిందంటూ ఛాంబర్ నుంచి వెళ్ళిపోయారు. సమావేశంలో టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



ఇంనీరింగ్ విభాగం వైఫల్యాన్ని ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ సంజీవరెడ్డి



ఆసరా పంపిణీ అవకతవకలపై ఆధారాలు చూపుతున్న కౌన్సిలర్ రహ్మత్ భేగ్



మాట్లాడుతున్న కమిషనర్



అధ్యక్ష స్థానంలో చైర్‌పర్సన్

వడ్డేశ్వరంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి : సిపిఎం

మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని కలిసిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డిని కోరారు. గురువారం ఎం.టి.ఎం.సి పరిధిలోని వడ్డేశ్వరం ఎస్సీ కాలనీలో ఇళ్లు వేసుకున్న 40 మంది పేదలకు, ఎమ్మెల్యే ఆర్కే అధికారులతో, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి, ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం గ్రామ నాయకులు ఎమ్మెల్యే ఆర్కే ని కలిసి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలం మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ 2007వ సంవత్సరం సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో భూ పోరాటం నడిపామని అన్నారు. 17 సంవత్సరాల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల పట్టాలను మంజూరు చేయడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఆనాడు ఇల్లు లేని నిరుపేదలు సర్వేనెంబర్ 40కి దక్షిణ భాగంలో 200 పైగా కుటుంబాలు భూ పోరాట కేంద్రంలో ఇల్లు నిర్మించుకోగా, కొంతమందికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించి, పట్టాలిచ్చిందని అన్నారు. సర్వే నెంబర్ 40లో ఇల్లు లేని నిరుపేదలు గత 17 సంవత్సరాలుగా ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా జీవిస్తున్నారని, 40 మందికి మాత్రమే పట్టాలి ఇచ్చారని అన్నారు. మరో 22 కుటుంబాల లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలివ్వాలని ఎమ్మెల్యే ఆర్కే ని ఆయన కోరారు. ఎమ్మెల్యే ఆర్కే లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా పరిశీలన చేస్తామని, సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సిపిఎం వడ్డేశ్వరం గ్రామ సీనియర్ నాయకులు వడ్డేశ్వరం బిక్షాలు, కారసాల స్వాతి , వైఎస్ఆర్సిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, కత్తిక మల్లికార్జునరావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, ఇళ్ల స్థలాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల జాబితాలను ప్రదర్శించాలని సబ్‌కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి దుగ్గిరాల

శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో పంట నిల్వచేసిన రైతులు జాబితాలో తమ పేర్లు లేకపోయినా తప్పులు ఉన్న వెంటనే సరిదిద్దుకోవాలని తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ కోరారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డుకు వచ్చి యార్డు సెలెక్షన్ గ్రేట్ సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావును రైతుల జాబితాలను మార్కెటింగ్ యార్డు, తాసిల్దార్ కార్యాలయం మరియు కోల్డ్ స్టోరేజ్ వద్ద ప్రదర్శించవలసిందిగా కోరారు. రైతులు తమ పేర్లను పరిశీలించుకొని తమ పేర్లు లేకపోయినా ఏమైనా తేడా లున్న వారం రోజుల లోపు కోల్డ్ స్టోరేజ్ కి సంబంధించిన పత్రాలతో యార్డు సిబ్బందికి సంప్రదించాలన్నారు. దీని కొరకు యార్డు ఇన్చార్జి సిహెచ్ రాంబాబును వ్యక్తిగతంగా కలవడం లేదా 99 494 99820 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసు కోవలసిందిగా కోరారు.

సేఫ్టీ నిబంధనలపై జోసిల్‌లో డెమో

ప్రజాశక్తి- మేడికొండూరు



పరిశ్రమలలో ముందస్తు ప్రమాద నియంత్రణ పై చేపట్టాల్సిన సేఫ్టీ నిబంధనలపై ప్రయోగపూర్వక డెమోను గురువారం మండలంలోని డోకిపర్రు జోసిల్ కంపెనీలో జరిగింది. గుంటూరు జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి ఎంవి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరిగింది. పలు పరిశ్రమలలో, రోడ్డు ప్రమాదాలలో ఎలాంటి భద్రతా చర్యలు, అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ప్రయోగపూర్వకముగా నిష్ణాతులైన అనుభవజ్ఞుల సమక్షంలో నిర్వహించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలలో పొగ ఉన్న ప్రదేశంలో ఉన్నవారిని ఎలా కాపాడాలో, బహుళ అంతస్తుల నుండి ఎలా రక్షించాలి అనే పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మురహరి, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డి, జోషిల్ కంపెనీ ప్రొడక్షన్ అడ్వైజర్ రామినేని బెనర్జీ బాబు, పలువురు జ్యోతి కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బినామి పేర్లతో భూములు కబ్జా

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద టిడిపి ఆధ్వర్యంలో దళితుల ఆందోళన

ప్రజాశక్తి దుగ్గిరాల

పెదకాకాని మండలం అనుమర్లపూడి గ్రామంలో దళితులు సాగు చేస్తున్న భూమిని పొన్నూరు ఎమ్మెల్యే కిలారు రోశయ్య అక్రమంగా తమ బినామీల పేర రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆ గ్రామానికి చెందిన దళితులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గురువారం దుగ్గిరాల సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. గత 40 సంవత్సరాల క్రితం దాదాపు 22 ఎకరాల చెరువు భూములు ప్రభుత్వం తమకు కేటాయిం చినదని అప్పటినుండి 56 మంది రైతులు సాగు చేసుకుంటు న్నామని ఎమ్మెల్యే అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి అక్రమంగా తమ బినామీలైన పెదకాకాని శివాలయం చైర్మన్ అమ్మిశెట్టి శంకర్రావు కుటుంబ సభ్యుల పేరా దుగ్గిరాల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఈనెల 26వ తేదీన రిజిస్టర్ చేయించారని ఆరోపించారు. రిజిస్టర్ చేయించుకున్న దస్త్రాలు ఆన్లైన్ లో కనిపించకుండా అధికారులు దాటేశారని ఆరోపించారు ఈ క్రమంలో కార్యాలయం వద్ద బైఠాయించి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సబ్ రిజిస్టార్ నవ కుమార్ వివరణ ఇస్తూ కలెక్టర్ నిషేధిత భూముల జాబితా నుండి ఆ భూములను డి నోటిఫికేషన్ ఇచ్చారని అడంగల్ లో పేరు ఉన్న వ్యక్తి రిజిస్టర్ చేశారన్నారు. తాము ఎటువంటి ఒత్తిళ్లకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయలేదని తెలిపారు.

విజయ హెల్త్ కేర్ ట్రస్ట్, నెహ్రూ యువకేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

రేపు బహుమతులు ప్రదానోత్సవ సభ

ప్రజాశక్తి-మంగళగిరి

విటిజేఎమ్ అండ్ ఐవిటిఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం విజయ హెల్త్ కేర్ ట్రస్ట్, నెహ్రూ యువ కేంద్ర గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ప్రారంభించాం విద్యార్థులకు పలు రకాల క్రీడలు నిర్వహించారు. విజేతలకు మార్చి రెండో తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుంది. కార్యక్రమానికి విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్, ఉడత శ్రీనివాస్, డిగ్రీ కళాశాల పిటి మాస్టర్ రవి, ట్రస్ట్ వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నాగేండ్ల కుమారి రామ్మోహనరావు

రాయవరం సర్పంచ్‌గా నాగేండ్ల కుమారి రామ్మోహనరావు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం రాయవరంసర్పంచ్ గా నాగేండ్ల కుమారి రామ్మోహనరావులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. అందులో భాగంగా తన నియోజకవర్గ పరిధిలోని రాయవరం సర్పంచ్ గా నాగెండ్ల కుమారి రామ్మోహన్‌రావుకు ప్రాధాన్యత కల్పించి సర్పంచిగా నియమించామన్నారు. నాగెండ్ల రామ్మోహన్రావు(బాబు) ఎస్సీ సామాజిక వర్గం నుండి తమ పార్టీలో కీలకమైన వ్యక్తిగా ఉంటూ, పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ పార్టీకి అండగా ఉన్నారన్నారు. అనంతరం నూతన సర్పంచ్ కుమారి రామ్మోహనరావు మాట్లాడుతూ పార్టీలో తమ సేవలను గుర్తించి తమకు సముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యేకి, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వాలంటీర్లు చేసిన సేవలకు గాను వారిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి బూడిద మంగమ్మ తనయుడు బూడిద శ్రీనివాసరావు, జడ్పిటిసి మల్లుస్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ సర్పంచులు నాగెండ్ల రమణ శ్రీనివాస రావు, పి. సుందరలీల, వైసిపి పట్టణ అధ్యక్షులు పోలా శ్రీని వాసరావు, వైసిపి నాయకులు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



శివరాత్రి ఉత్సవాలను సమన్వయంతో నిర్వహించాలి

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని కృష్ణా నది ఒడ్డున గల సత్రశాలలో మార్చి 8 నిర్వహించబోయే శివరాత్రి ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి దిగ్విజయం చేయాలని ఎంపీడీవో శంకరరావు కోరారు గురువారం సత్రశాలలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ట్రస్ట్ బోర్డు చైర్మన్ బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, ఉచితంగా ప్రసాదం అందజేయాలని, మంచినీటి కొరత లేకుండా విద్యుత్తు అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో ఈవో నెమలిరెడ్డి, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఆర్టీసీ డిఎం పిచ్చయ్య పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - నరసరావుపేట



స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్, లిబర్టీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం,తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్ క్యాప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి నాగమల్లేశ్వరరావు తెలిపారు.

జూన్, జులైలో మెడికల్ కాలేజీ ప్రారంభం

పనులను పరిశీలించిన కలెక్టర్, గురజాల ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండలంలోని కామేపల్లి వద్ద మెడికల్ కాలేజీ భవనాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి గురువారం సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు జిల్లాలో మెడికల్ కాలేజీ మంజూరు చేయటం గొప్ప విషయమన్నారు. ఈ మెడికల్ కాలేజీ ద్వారా గురజాల నియోజకవర్గ స్వరూపమే మారబోతుందని చెప్పారు. మొదటి విడతగా 100 పడకల ఆసుపత్రి భవనం పూర్తయిందని, జూన్‌లో వైద్య సేవలు మొదలవుతాయని తెలిపారు. కాలేజీ మంజూరు, నిర్మాణంలో స్థానిక ఎమ్మెల్యే కృషి చెప్పుకోదగ్గదన్నారు. జూన్, జూలై నెలల్లో హాస్పటల్ ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నామని, ఒక బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్



ఆస్పత్రిని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

పూర్తవగా మిగతా పనులనూ సత్వరమే పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాకే ప్రతిష్టాత్మకంగా మెడికల్ కాలేజీ ఉంటుందన్నారు. ఇకమీద అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు.

ముప్పాళ్ల ఎంఇఓ ఉద్యోగ విరమణ : ఘన సన్మానం

ప్రజాశక్తి-ముప్పాళ్ల



ఎంఇఒ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఉద్యోగ విరమణ పొందిన ముప్పాళ్ల ఎంఇవో ఒంగోలు రాజుకు ఉపాధ్యాయులు,విద్యావనరుల కేంద్రం సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఎంఇవోకు వీడ్కోలు పలుకుతూ ఊరేగింపు నిర్వహిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన సభలో ఎమ్మెల్సీ కెయస్ లక్ష్మణరావు పాల్గొన్ని ఎం ఇవో దంపతులను ఘనంగా సన్మానించారు.తన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలకు చేర్చి ఉంటారనీ ఆయన సేవలను కొనియాడారు. ఒంగోలు రాజును మండల టిడిపి అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, వైసిపి నాయకులు ఎంజెఎం రామలింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ సిసి ఆఫీసర్ కోంజేటి సాయిజగన్నాథరావు,రామారావు,సురేష్ మరియు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు,ఎన్ సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాటిపై జగన్ కక్ష సాధింపు తగదు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ పై అక్రమ కేసులు బనాయించడాన్ని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఖండించారు.గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో తెలుగు జన విజయకేతనం జండా సభను మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నాలుగు రోజులుగా అక్కడే ఉండి విజయవంతం చేశారన్న అక్కసుతో సిఎం జగన్ ఆయనపై కక్ష కట్టారని విమర్శించారు. శరత్ కు ఆ కంపెనీతో ఎటువంటి సం బంధం లేదని కనీసం షేర్ హెూల్డర్ లేకపోయినప్పటికీ పుల్లారావును భయపెట్టేందుకు తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. ఈ నెల 2వ తేదీన దాచేపల్లిలో 'రా కదలిరా' సభ జరగనుందని, పలనాడు జిల్లా నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన పల్నాడు జిల్లాలో సత్తా చాటుకుంటుందని, ఏడు అసెంబ్లీ స్థానాలు, ఎంపీ స్థానంలో విజయం సాధించడం ఖాయమని తెలిపారు.



వైసిపికి జెడ్పిటిసి రాజీనామా

నూజెండ్ల మండలం వైసిపి జెడ్పిటిసి జడ్డ సుబ్బులు వైసీపీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు నిర్ణయించుకొని జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులుని పార్టీ కార్యాలయంలో జడ్డ సుబ్బులు, రామయ్య దంపతులు కలిశారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు లీలావతి దంపతులు, జడ్పిటిసి దంపతులను సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. త్వరలో టిడిపిలో చేరుతామని వారి నిర్ణయాన్ని తెలిపారు.



చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలో జరగనున్న చంద్రబాబు నాయుడు 'రా కదిలిరా 'సభను విజయవంతం చేయాలని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. సత్తెనపల్లి పట్టణం రఘురాంనగర్‌లోని కన్నా క్యాంపు కార్యాలయం లో టిడిపి నియోజకవర్గ ముఖ్య నాయకులు క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలతో గురువారం సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామం నుండి క్రియాశీలక కార్యకర్తలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

గోగులపాడులో టిడిపి ప్రచారం

ప్రజాస్వామ్యాన్ని జగన్మోహన్ రెడ్డి అపహాస్యం చేస్తున్నాడని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం గోగులపాడులో కన్నా లక్ష్మీనారాయణ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నూతన షెడ్‌ల ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి-మాచర్ల



స్థానిక చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం భక్తుల సహకారంతో 2 నూతన షెడ్‌లు ఏర్పాటుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో సందర్శకుల సౌకర్యార్థం కొత్త వెంకట సుబ్బారావు, వంకాయల సాంబశివరావు, కొత్త శ్రీనివాసరావు, ముప్వ ప్రకాష్‌లు రూ.9 లక్షలు సమకూర్చారు. నూతన షెడ్స్ నిర్మాణానికి ఆర్థికంగా సహకారం అందించిన వారిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని దేవాలయంలో ఇతర సౌకర్యాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ జి.నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పి.నరసింహరావు, ఇఓ సాంబయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్లు ఎం. శ్రీనివాసరావు, దస్తగిరి, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు, కౌన్సిలర్ పి.శ్రీనివాసరావు, కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పల్స్ పోలియోపై అవగాహన

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో గురువారం ఈ నెల 3న జరగనున్న పల్స్ పోలియో పై అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వైద్యాధికారి రేవతిబాయి మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఈ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో 0-5 సంవత్సరాల లోపు1831 మంది పిల్లలు ఉన్నట్లు గుర్తించామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 13 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ పల్స్ పోలియో కేంద్రాలలో 52 మంది సిబ్బందిని, ఇద్దరు సూపర్ వైజర్లను నియమించినట్లు చెప్పారు.

ప్రజాశక్తి-మాచర్ల



మార్చి 3 న చిన్నారులకు సామూహికంగా పోలియో చుక్కలు వేయనున్న నేపథ్యంలో స్థానిక మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి డాక్టరు శివలీల అధ్యక్షత వహించారు. ముందుగా ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. శివలీల మాట్లాడుతూ పట్టణంలోని 0 నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులు 6,208 మంది ఉన్నట్లు తెలిపారు. వీరికి పోలియో చుక్కలు వేసేందుకు 34 పోలియో బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 136 మంది సిబ్బంది కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మార్చి 4, 5వ తేదిలలో కూడ ఆదివారం చుక్కలు వేయని వారి కోసం పోలియో చుక్కలు వేసే కార్యక్రమ నిర్వహిస్తామన్నారు.

వైకుంఠపురం ఆలయాన్ని సందర్శించిన అనిల్ కుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి



మండలంపరిధి వైకుంఠపురంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఎంపి అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ గురువారం సందర్శించారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా తొలిసారిగా అనిల్ కుమార్ యాదవ్ అమరావతి మండ లానికి వచ్చారు. అనంతరం పునీత ఆంతోని చర్చి వద్ద ఫాదర్ ను కలిశారు.

తూర్పు కాపుల సంక్షేమ సంఘం తరపున ఆర్థికసాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తూర్పు కాపుల సంక్షేమ సంఘం తరపున నిరుపేదలకు శుభకార్యాలకు, మృతి చెందిన వారి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు మీసాల జోగి నాయుడు అన్నారు. స్థానిక 26వ వార్డు గుండయ్య తోటలోని తన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మృతి చెందిన వారి మట్టి ఖర్చులకు రూ.4,200, వివాహానికి రూ.5 వేలు ఇస్తున్నట్లు చెప్పారు. పేద విద్యార్థులు చదువుకునేందుకు వారికి కూడా త్వరలోనే సాయమందిస్తామని, ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శుక్రవారం 1 మార్చి 2024

ఉర్దూ పాఠశాల విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-తాడేపల్లి : జాతీయ సైన్స్ డే సందర్భంగా గుంటూరు పరీక్షా భవన్‌లో జరిగిన పోటీల్లో తాడేపల్లి పట్టణంలోని నులకపేట ఎంపియుపిఎస్ ఉర్దూ పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని యామిని వ్యాసరచన విభాగంలో మొదటి స్థానం సాధించింది. ఈ సందర్భంగా గురువారం తాడేపల్లి ఎంఇఒలు శ్వేతకుమారి, నాగేశ్వరరావు, ఉపాధ్యాయ ఎరాలు ఎస్‌కె షాహిద్ అలీ, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ షాజీర్ విద్యార్థినిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

హామీలను అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-తాడేపల్లి

అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అంగన్‌వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు (సిఐటియు) వై.నేతాజీ డిమాండ్ చేశారు. గురువారం ప్రకాష్‌నగర్ సిఐటియు కార్యాలయం వద్ద జరిఇన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం హామీనిచ్చి నెలరోజులు దాటుతున్నా జిఒ విడుదల చేయకపోవడం అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే జిఒలు ఇచ్చి డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. అంగన్‌వాడీ హెల్పర్లు కూడా అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, సమ స్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. హామీలు నెరవేర్చకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి వేముల దుర్గారావు, అంగన్‌వాడీలు అనూష, శశిరాణి, లక్ష్మి, మధు, తంబిరాణి పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి :వైసిపి ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్వీర్యం చేసిందని నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య విమర్శించారు. గురువారం పెనుమాకలో బ్యాడ్మింటన్ లీగ్ పోటీలను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. 3వ తేదీ వరకు జరిగే ఈ పోటీలో 187 జట్లు పాల్గొంటున్నట్లు చెప్పారు. పోటీల్లో గెలుపొందిన వారిని నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి టి.జానకీదేవి, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, పట్టణ, రూరల్ అధ్యక్షులు వెంకట్రావు, సుబ్బారావు, కాట్రగడ్డ మధు తదితరులు పాల్గొన్నారు.

సంపత్‌నగర్‌లో కంటైనర్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. గురువారం నగరంలోని 20వ డివిజన్ సంపత్‌నగర్‌లో 33/11 కె.వి కంటైనర్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మేయర్ మనోహర్‌నాయుడు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.6.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ కంటైనర్ సబ్‌స్టేషన్ వల్ల చుట్టుప్రక్కల 6 డివిజన్ల పరిధిలోని ప్రజకలు లోవోల్టేజ్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవచ్చన్నారు. గతంలో వేసవి వచ్చిందంటే సదరు ప్రాంతాలలో లోవోల్టేజ్ సమస్య అధికంగా ఉంటుందని, దానివలన గహోపకరణాలు కూడా బెబ్బతింటున్నాయన్నారు. రానున్న 3 నెలల కాలంలో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ సబ్ స్టేషన్ జిల్లాలోనే అత్యాధునికమైందని, ఫీడర్లు, వైర్లు ట్రాన్స్ ఫార్మర్లు అన్ని కంటైనర్‌లోనే ఉంటాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల వెంకట రమణ, కాండ్రుకుంట గురవయ్య, గేదెల నాగారంగమని రమేష్, సాదు ఉమా మహేశ్వరి రాజేష్, ఏ.పి.సి.పి.డి.సి.యల్ యస్.ఈ ఆవుల మురళికృష్ణయాదవ్, ఈ.ఈ తిరుమలశెట్టి శ్రీనివాస పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మేయర్, ఎమ్మెల్సీ తదితరులు

ఉపాధి దెబ్బతీస్తున్న జగన్ : పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



వేలాది మందికి ఉపాధి కల్పించే ఫ్యాక్టరీలను రాష్ట్రం నుంచి పంపించేందుకు సిఎంజగన్ కంకణం కట్టుకున్నారని టిడిపి గుంటూరు లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. జిల్లా టిడిపి కార్యాలయంలో గురువారం గుంటూరు పశ్చిమ టిడిపి నాయకుల ఆత్మీయ పరిచయ కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడారు. 80 వేల మందికి అన్నం పెడుతున్న ఎంపి గల్లా జయదేవ్‌కు చెందిన అమర్ రాజా ఫ్యాక్టరీని రాష్ట్రం నుంచి పంపించేంతవరకు ఈ జగన్ నిద్ర పోలేదని, అన్ని వేల మందికి అన్నం దూరమవుతుందని తెలిసినా లెక్కచేయని వ్యక్తి జగన్ అని ఆయన చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇలాంటి ఎన్నో అరాచకాలను చూసి తట్టుకోలేకే తాను రాజకీయాల్లోకి వచ్చానని పెమ్మసాని స్పష్టం చేశారు. మరోసారి వైసిపి గెలిస్తే ఈ రాష్ట్రాన్ని మరెవ్వరూ కాపాడలేరన్నారు. అలాగే గుంటూరు వెస్ట్ టిడిపి ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర(నాని) మాట్లాడుతూ మరో 48 రోజులు ఎన్నికలకు సమయం ఉందని, వాడ వాడల్లో, వీధి వీధినా కార్యకర్తలు తిరిగి పనిచేసి తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి దోహదపడాలని కోరారు. టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ,తెలుగు యువత అధ్యక్షుడు రాయపాటి సాయి కష్ణ, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, క్రిస్టియన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు దూరం

గుంటూరులో వడ్డెర సంఘ నాయకుల తీర్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే పార్టీలకే ఓటు వేయాలని ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు దూరంగా ఉండాలని వడ్డెర రాజకీయ చైతన్య సభ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అరండల్ పేటలోని జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు తీర్మానించారు. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రముఖ వడ్డెర నాయకులు హాజరు అయ్యారు. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల జనాభా దామాషా ప్రకారం తమకు ప్రాతినిధ్యం కల్పించాలని తీర్మానం చేశారు. వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవుళ్ళ మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపుగా 30 లక్షల జనాభా కలిగి అత్యధిక ఓటర్లు కలిగిన అనంతపురం ఉమ్మడి జిల్లా పుట్టపర్తి హిందూపురం పార్లమెంటు స్థానం మరియు గుంటూరు ఉమ్మడి జిల్లాలోని నరసరావుపేట పార్లమెంటు స్థానం, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, నెల్లూరు జిల్లా కావలి స్థానాలను వడ్డెరలకు కేటాయించాలని తెలుగుదేశం పార్టీని కోరారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడును కలిసి ఇప్పటికే పలు మార్లు విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా బత్తుల వెంకటేష్ పేరు పరిశీలించాలన్నారు. హిందూపురం పార్లమెంటు స్థానాన్ని ఆశిస్తున్న కొల్లకుంట అంజన్నప్ప, పుట్టపర్తి అసెంబ్లీ స్థానాన్ని ఆశిస్తున్న ఆశావాహులు చాలామంది ఉన్న నేపథ్యంలో ఎవరికి సీటు ఇచ్చినా గెలిపిస్తామని అన్నారు. పలువురు వక్తలు ప్రసంగిస్తూ భవిష్యత్తులో వడ్డరులకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీని బట్టి ఆయా పార్టీల విజయానికి రాష్ట్రవ్యాప్తంగా వడ్డెరలు ఏకతాటిపై విజయానికి కృషి చేస్తామని , చేయాలని వడ్డెరులకు పిలుపునిచ్చారు. వడ్డెర పోరాట హక్కుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు దేవల్ల వెంకట్, డిఎస్పి వేణు గోపాల్, మల్లెల జయరామ్, దేవళ్ళ మల్లికార్జునరావు, చల్లా పుల్లారావు, పల్లపు జయ చంద్రమోహన్, బత్తుల వెంకటేష్, ఆలేరు వడ్డె నాగేంద్ర, వేముల రాంబాబు, వేముల శివ, బత్తుల దుర్గారావు, బత్తుల బసవ కుమార్, ప్రముఖ వడ్డెర సంఘ నాయకులు ఇర్ల. బ్రహ్మయ్య కాకినాడ వర్మ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న రాష్ట్రనాయకులు దేవళ్ల మురళీ

జామాయిల్, కలప వేలాన్ని తక్షణం నిలిపేయాలి

అటవీ శాఖ కార్యాలయం వద్ద రైతు సంఘం ధర్నా

ప్రజాశక్తి మంగళగిరి

ఆంధ్ర ప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జామాయిల్ కలప వేలంలో కొందరు గుత్తేదారులు సిండికేట్‌గా మారి మార్కెట్ కన్నా తక్కువ ధరకు కారుచౌక గా టెండర్లు దక్కించుకుంటున్నారని, జామాయిల్ కలప వేళలో అమ్మకంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా మార్చి 1 తేదీ,అలాగే మార్చి 14వ తేదీన ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రకటించిన కలప వేలం పాటను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి నగరంలోని అటవీ శాఖ కార్యాలయం దగ్గర గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చైర్మన్ మధుసూదన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. వినతి పత్రం అందుకున్న మధుసూదన్ రెడ్డి, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులకు, మంత్రులకు, తెలియజేసి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. జామాయిల్ కలపకు రేటు వచ్చే విధంగా చూస్తానని చెప్పారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, గుజ్జల ఈశ్వరయ్య, కే వి వి ప్రసాద్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జామాయిల్ కలప వేలంలో కొందరు గుత్తేదారులు సిండికేట్‌గా మారి మార్కెట్లో సుమారు రూ.6000 రూ 3,460లకు కారు చౌకగా టెండర్లు దక్కించు కు న్నారని, నెల్లూరు తిరుపతి పల్నాడు జిల్లాలలో సంస్థ ద్వారా నిర్వహించిన వేలంలో కేవలం ముగ్గురు మాత్రమే వ్యాపారులు పాల్గొనడం జరిగిందన్నారు. గతంలో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జామాయిల్ కలప అమ్మిన కారణంగా రూ.600లకు పైగా ధర తగ్గి జామాయిల్ రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. ఫారెస్ట్ కార్పొరేషన్ భూములలో జామాయిల్ కర్ర పెంపకాన్ని విరమించుకొని ఫల సాయం ఇచ్చే పండ్ల తోటను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు, మార్కెట్లో కలప ధర తగ్గి రైతులకు నష్టం జరగకుండా ఉంటుంది అన్నారు. కార్యక్రమంలో ఏపీ సామాజిక వన రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి వి హనుమారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య, ప్రకాశం జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





ఎన్ఆర్ఐ విద్యార్థులకు బహుళజాతి కంపెనీలో ఉద్యోగాలు

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని ఎన్ఆర్ఐ ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ప్రముఖ కోడ్ నెక్స్ట్ కంపెనీ క్యాంపస్ ఇంట ర్వ్యూలు నిర్వహించారు. దీనిలో కళాశాలకు చెందిన 11మంది విద్యార్థులకు ఉత్తమ ప్యాకేజీతో కంపెనీలో ఉద్యోగాలు లభించాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోటా శ్రీనివాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో మొదటి సంవత్సరము నుండి, విద్యార్థులలో అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తూ వారందరూ ప్రతిభావంతులుగా ఎదిగే విధంగా అవకాశాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఉద్యోగాల పై అవగాహన కల్పిస్తూ వాళ్ళల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్నామని, ఈ సందర్భంగా శిక్షణను ఇస్తున్న కళాశాల ప్లేస్మెంట్ విభాగపు అధిపతి రాజశేఖర్‌ను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఈవో సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి రావు, ఎన్నారై సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి తిలక్ బాబు, పలు విభాగాల హెచ్ ఓ డి లు అధ్యాపక సిబ్బంది విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామి వారి

విగ్రహ ప్రతిష్ట, ధ్వజారోహణ మహోత్సవం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణంలో వడ్లపూడి సెంటర్లో గురువారం శ్రీ భద్రావతి సమేత శ్రీ భావన ఋషి విగ్రహ ప్రతిష్ట, ధ్వజా రోహణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను సందర్శించిన లోకేష్

ప్రజాశక్తి మంగళగిరి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం మంగళగిరి నియోజకర్గంలోని పలు ఆలయాలను దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషిస్వామి వార్ల విగ్రహప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు లోకేష్‌కు స్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దామర్ల కుబేర్ స్వామి, చింత క్రింది కనకయ్య, వంగర పెద్ద లక్ష్మయ్య, గంజి రవీంద్రనాథ్, మునగపాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి : రేమినిశెట్టి

ప్రజాశక్తి మంగళగిరి



విజయవాడ పీసీసీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్లో మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా తమ పేరును పరిశీలించాలని కోరుతూ యర్రబాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కాపు సాధికారిక చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రేమినిశెట్టి హనుమంతరావు పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేశారు. రేమినిశెట్టి గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, ఉపాధ్యక్షులు, పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఎన్ఎస్ యుఐ కార్యదర్శి పదవులు నిర్వహించారు. ఈ సందర్భంగా రేమినిశెట్టి మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులను చేపట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. కాపుల అభ్యున్నతికి పాటుపడే పార్టీ కాంగ్రెస్ అని, రాష్ట్రంలో కాపులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు.

3వ రోజుకు టెట్ పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్) పరీక్షలు కొనసాగుతున్నాయి. 3వ రోజు గురువారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో కలుపుకొని 1790 మంది విద్యార్థులకుగాను, 1664 మంది హాజరయ్యారు. 127 మంది గైర్హాజరయ్యారు.

రేపు టిడిపిలో చేరనున్న శ్రీకృష్ణదేవరాయలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో మార్చి 2న జరిగే రా కదలి రా బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయులు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని, పల్నాడు అభివద్ధికి కట్టుబడి టిడిపి నుంచి నర్సరావుపేట ఎంపిగా ఈసారి పోటీచేయనున్నట్లు ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ, అభివద్ధిని సాధించుటకే తన ప్రతి అడుగు, ఆలోచన ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో సాధించుకున్న వాటిని పూర్తి చేసుకోవటంతో పాటుగా రానున్న కాలంలో ఇంకొన్ని అభివద్ధి పథకాలు చేపట్టేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.దాచేపల్లి సభకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు.


నేడు, రేపు మలినేనిలో జాతీయ స్థాయి ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో మార్చి 1, 2 తేదీల్లో సంస్కృతి-2024 పేరుతో జాతీయ స్థాయి టెక్నో, కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, జెఎన్‌టియు-కె డైరెక్టర్ బి.బాలకృష్ణ పాల్గొంటారన్నారు. దాదాపు 1800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి రిజిస్టర్ చేసుకున్నట్లు ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ జి.రామస్వామి తెలిపారు.

స్టేడియంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు


అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

బిఆర్ స్టేడియంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకు రావడానికి శాప్, జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం బిఆర్ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత స్టేడియంలో జరుగుతున్న క్రికెట్‌గ్రౌండ్, వాకింగ్‌ట్రాక్, గ్యాలరీ మరమ్మతులు, డ్రైన్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై శాప్ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ సుధీర్ఘకాలం తర్వాత నగరంలోని బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తి అయితే తూర్పు నియోజకవర్గ ప్రజలకు అత్యుత్తమ వసతులతో కూడిన స్టేడియం అందుబాటులోకి వచ్చినట్లే అని అన్నారు. మార్చి 15 నాటికి గ్రౌండ్ పనులు, 25 నాటికి గ్యాలరీ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాప్ ఇంజినీరింగ్ అధికారులు స్టేడియంలో నీరు బయటకు వెళ్లేందుకు డ్రైన్లు నిర్మాణం చేసే ముందే జిఎంసి ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, లేకుంటే లెవల్స్ సరిగా లేక నీరు నిలిచే అవకాశం ఉందన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వాకర్స్ వస్తుంటారని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పర్యటనలో శాప్ ఈఈ సిద్దయ్య, జిఎంసి ఈఈ కోటేశ్వరరావు, డిఎస్‌డిఒ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం


ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్ర క్రైస్తవ కళాశాల బిఎస్సీ విద్యార్థిని తూమాటి జీవశరణ్‌కి కందిమళ్ల శివప్రసాద్ ఇంటర్న్‌షిప్ ఫీజు కోసం రూ.3వేలు అందించారు. ఈ మొత్తాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజెస్ చేతులమీదుగా విద్యార్థినికి అందించారు. కార్యక్రమంలో ప్రజాలోచన వేదిక అధ్యక్షులు యం.రాజేంద్రప్రసాద్, విశాలాంధ్ర జిల్లా మేనేజర్ వి.విఎల్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కరీమున్నీసా సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ ఉర్దూ ప్రాధమిక పాఠశాల ఉపా ధ్యాయు రాలు కరీమున్నీసా ఉద్యోగ విరమణ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో గురువారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉర్దూ డిఐ ఖాసిం మాట్లాడుతూ 1983లో ఉపాధ్యాయ వృత్తి చేపట్టి, దాదాపు 41 సంవత్సరాల పాటు జిల్లాలో వివిధ పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన కరీమున్నీసా కృషిని అభినందించారు. కార్యక్రమంలో ఎంఇఒలు వెంకటేశ్వరరావు, జ్యోతికిరణ్, నాగేంద్రమ్మ, గరల్స్ హైస్కూల్ హెచ్‌ఎం బి.విజయలక్ష్మి, కార్పొరేటర్ చిష్టీ, ఉపాధ్యాయులు, పాల్గొని దుశ్శాలువాలతో కరీమున్నీసాను అభినందించారు.



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఉర్దూ డిఐ ఖాసిం, కార్పొరేటర్, ఉపాధ్యాయులు

యూనివర్సిటీలు క్రీడల్ని ప్రోత్సహించాలి

నేషనల్ అథ్లెటిక్స్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



దేశంలోని అన్ని యూనివర్సిటీలు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం కల్పించి విద్యార్థులను క్రీడల పరంగా ప్రోత్సహించాలని నేషనల్ అథ్లెటిక్స్ కోచ్ మరియు ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ కోరారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం ఉదయం 'ఉద్గమ్ 2024' పేరిట ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించిన రమేష్ వివిధ యూనివర్సిటీలను నుంచి పోటీలకు హాజరైన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న క్రీడా పటిమను వెలికి తీయాల్సిన బాధ్యత కోచ్‌లదే అన్నారు. అటు క్రీడల్లోనూ, ఇటు అథ్లెటిక్స్‌లోనూ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తగిన ప్రాధాన్యం కల్పించి వారిని క్రీడల పరంగా ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ స్థాయి నుంచి ఆసియా క్రీడల స్థాయికి ఎదిగిన విజయప్రస్థానాన్ని వివరించారు. క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తోన్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యానికి రమేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ కుమార్ అరోరా మాట్లాడుతూ, రాగల మూడేళ్లలో యూనివర్సిటీ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలను వర్సిటీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. మార్చి 2వ తేదీ వరకూ జరిగే ఈ పోటీల్లో 18 టీములు పాల్గొంటున్నాయనీ, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బాల్, చెస్, టెన్నిస్, పవర్లిఫ్టింగ్ క్రీడాంశాల్లో పోటీలు ఉంటాయని స్పోర్ట్స్ డైరెక్టర్ సుస్మితా సింగ్ తెలిపారు. శనివారం సాయంత్రం జరిగే క్రీడల ముగింపు సభలో విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, డీన్ డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ విష్ణుపథ్, డైరెక్టర్లు సుస్మితా సింగ్, అనిల్ నిగమ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే భావి పారిశ్రామిక వేత్తలు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు చదువుతోపాటు ఉపాధి కల్పన అవకాశాలు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఉపయోగపడే 21వ శతాబ్దపు నైపుణ్యాలను అలవర్చుకోవాలని డిఇఒ పి.శైలజ అన్నారు. గురువారం స్థానిక స్టాల్‌గర్ల్స్ హైస్కూల్లో నిర్వహించిన ఎంటర్‌ప్రెన్యూరియల్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం జిల్లా స్థాయి ఎక్స్‌పోను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్‌ఇఆర్‌టి, సమగ్ర శిక్ష, వివిధ స్వచ్ఛంద సంస్థలు ఉద్యమ్, రీడ్‌బెనిఫిట్, అఫ్లోటన్ సంయుక్తంగా నిర్వహించాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ ఎక్స్‌పోలో ప్రదర్శించిన ఆవిష్కరణలను డిఈఓ శైలజ, డిసిఇబి సెక్రటరీ జి.లలితప్రసాద్, ఉర్దూ పాఠశాలల డిఐ ఎస్‌కెఎండి ఖాసిం, జిల్లా సైన్స్ అధికారి రవికుమార్, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ గౌసుల్‌మీరా, ప్రోగ్రామ్ జోనల్ మేనేజర్ బ్రహ్మం, జిల్లా మేనేజర్ ఆరాధ్య శర్మ పర్యవేక్షించారు. ఈఎక్స్‌పోలో మంగళగిరి సి.కె. గరల్స్ హైస్కూల్ ప్రథమ స్థానం, పెనుమాక జెడ్పీ హైస్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు అధికారులు వెల్లడించారు. విజేతలకు సర్టిఫికెట్లు, ట్రోఫీలు బహూకరించారు.



విజేతలను అభినందిస్తున్న అధికారులు

ముగిసిన ప్రభుత్వ మహిళా కాలేజి క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జోసఫ్‌నగర్, కష్ణబాబు కాలనీలో గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.ధాత్రికుమారి ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ క్యాంప్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వి. కోటేశ్వరరావు అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజ స్థితిగతులను ఆకళింపు చేసుకొని విద్యార్థినులు ఉన్నత స్థానాలను అధిరోహిస్తారన్నారు. కార్పొరేటర్ కె.కరుణకుమారి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిచారు.కార్యక్రమంలో 77వ సచివాలయం అడ్మిన్ శ్రీవిద్య , అధ్యాపకులు డాక్టర్ వి. భవాని, డాక్టర్ పి.విజయలక్ష్మి, సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు.


వైద్యశిబిరంలో పరీక్షలు చేసి, మందులు ఇస్తున్న వైద్యులు

4వ రోజుకు చలపతి ఎన్ఎస్ఎస్ క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు: లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ సహకారంతో ఎన్ఎస్ఎస్ విభాగం-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ రోజు స్పెషల్ క్యాంప్ లో భాగంగా గురువారం జొన్నలగడ్డ గ్రామంలో 'పాఠశాల-ఆరోగ్యం, పరిశుభ్రత, ప్రథమ చికిత్స'పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు, క్రాస్ వర్డ్ పజిల్ వంటి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టించటానికి పాఠశాల శుభ్రత చాలా ముఖ్యమైనదని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పేర్కొన్నారు. తరగతి గదులు, సాధారణ ప్రాంతాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. ఇది సమర్థవంతమైన బోధన, అభ్యాసాన్ని ప్రోత్సహించే సానుకూల వాతావరణానికి దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు తహశీల్దార్ పి.నగేష్, సర్పంచ్ యం.శిరీష, జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం యన్.రాజేశ్వరి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె.యస్.రజినీ కాంత్ పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్, తదితరులు

ముగిసిన హిందూ కాలేజి ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

హిందూ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో గుంటూరు రూరల్ మండలంలోని వెంగళాయపాలెంలో ప్రత్యేక శిబిరం చివరి రోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వెంగళాయపాలెం గ్రామ సర్పంచి ఎన్.లలితకుమారి ప్రారంభించారు. ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న విద్యార్థులను సర్పంచ్ అభినందించారు. హిందూ కళాశాల ప్రిన్సిపాల్ పీఎం ప్రసాద్ మాట్లాడుతూ.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. విద్యార్థి దశ నుంచే సేవా భావాల్ని అలవర్చుకోవాలని ఆయన అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కెవిఎస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గత వారం రోజులుగా ఈ గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని ఘనంగా నిర్వహించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి వేణుగోపాల్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జె.సుధీర్‌కుమార్ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.వెంకటరాము పర్యవేక్షించారు.

వెంగళాయపాలెంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ మహిళా కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1 ప్రత్యేక శిబిరంలో భాగంగా దత్తత గ్రామమైన వెంగళాయపాలెంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కోస్టల్ హెల్త్ కేర్ హాస్పిటల్, హ్యాపీ డెంటల్ క్లినిక్ సౌజన్యంతో చేపట్టిన ఈ వైద్యశిబిరంలో ప్రజలకు బి.పి, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంగళాయపాలెం సర్పంచ్ లలితకుమారి, వైస్ ప్రెసిడెంట్ మాధవి, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, బిహెచ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కౌశల్యదేవి, నిర్వహణ అధికారి యం.గిరిజ, లక్ష్మీదీప్తి, భారతి తదితరులు పాల్గొన్నారు.


సుధీర్‌కుమార్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు